AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.12/2021/SP/TS** **Date: 18-02-2021**

# శ్రీ సత్యసాయి ఆరాధనా మహోత్సవం సందర్భంగా స్వామివారి దివ్య సన్నిధిలో పంచరత్న కృతుల ఆలాపన

ఆత్మీయులైన సాయి సోదర సోదరీమణులకు,

సాయిరాం!

ఈ సంవత్సరం స్వామి వారి ఆరాధనా మహోత్సవం సందర్భంగా శనివారం, 24-04-2021 నాడు ప్రశాంతి నిలయంలో స్వామివారి దివ్య సన్నిధిలో పంచరత్న కృతులు ఆలపించు అవకాశం శ్రీవారి దయ వలన మరొకసారి లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు ఆసక్తి గల కర్నాటిక్ సంగీతములో నిష్ణాతులైన విద్వాంసులకు ఆహ్వానం పలుకుతున్నాం.

స్వామివారిని స్తుతిస్తూ సంస్కృతం / తెలుగులో రచించబడిన 5 ప్రత్యేక కీర్తనలైన ఈ పంచరత్న కృతులు కర్నాటిక్ శాస్త్రీయ సంగీత (Carnatic music) బాణిలో 2015 ఆరాధనా మహోత్సవం నాడు స్వామివారి విద్యార్థులు మరియు భారతదేశంలో పేరెన్నికగన్న సంగీత విద్వాంసులు కలిసి మొట్టమొదట ఆలపించిన నాటి నుండి ప్రతి సంవత్సరం కొనసాగుతూ వస్తున్న విషయం తెలిసే ఉంటుంది.

మన తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల కర్నాటిక్ సంగీతములో (Carnatic music) నిష్ణాతులైన విద్వాంసులు క్రింద ఇవ్వబడిన గూగుల్ షీట్ లో తమ వివరములు మార్చ్ 25వ తేదీ లోపు శ్రీ సాంబమూర్తి గారికి (9440654545) పంపవలసినదిగా కోరుతున్నాను.

రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుండి వచ్చిన పేర్లను మార్చ్ 30వ తేదీ లోపు నిర్వాహకులకు, ఆశ్రమవాసులకు పంపించడం ద్వారా సమగ్రమైన లిస్ట్ తయారుచేయడం, వసతి మొదలగు సౌకర్యములు సమకూర్చడం సులభతరం అవుతుంది. జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులందరూ తమ తమ జిల్లాలలోని ఆసక్తిగల కర్నాటిక్ సంగీతములో నిష్ణాతులైన విద్వాంసుల పేర్లు వెంటనే పంపవలసినదిగా కోరుతున్నాను.

https://docs.google.com/spreadsheets/d/1230ly7N9XNd0cwOLwg5qm4fVotKt7XoxoVKvHNvbslA/edit?usp=drive_web

ప్రేమతో,

సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్